# ‘ఇక్కడ జ్ఞానము విక్రయింపబడును’

(కొంత విజ్ఞానం - కొంత వినోదం)



నీలంరాజు లక్ష్మీప్రసాద్

# ‘ఇక్కడ జ్ఞానము విక్రయించబడును’

## (కొంత విజ్ఞానం - కొంత వినోదం)

నీలంరాజు లక్ష్మీప్రసాద్

విద్యార్థిమిత్ర ప్రచురణలు

కర్నూలు

‘ఇక్కడ జ్ఞానము విక్రయింపబడును’-(కొంత విజ్ఞానం-కొంత వినోదం)

నీలంరాజు లక్ష్మీ ప్రసాద్
91/3 RT , విజయనగర కాలనీ, హైదరాబాద్ - 500 057
ఫోన్: 040-23346115

తొలి ముద్రణ : జనవరి 2015

సర్వహక్కులు : రచయితవి

ప్రతులు: 1000

మూల్యము : రూ.50/-

ప్రతులకు : 1. విద్యార్థి మిత్ర ప్రచురణలు
ఫ్రెండ్స్ బుక్‌డిపో,
షాప్ నెం: 14, పార్కురోడ్,
మున్సిపల్ బిల్డింగ్స్, కర్నూలు - 518 001
సెల్ : 9441373304

2. నవోదయ బుక్ హౌస్, ఆర్యసమాజ్ ఎదురుగా
కాచిగూడ, హైదరాబాద్ - 500 027,
ఫోన్:040-24652387

డి.టి.పి. : డి.దస్తగిరి, సెల్: 9293124826
కర్నూలు - 518002.

ముద్రణ : ఫ్రెండ్స్ ప్రింటర్స్ & బైండర్స్, కర్నూలు.
సెల్: 9440769009

## కృతజ్ఞతలు

2004లో, నేను నా మొదటి పుస్తకం అరుణాచల శ్రీరమణుల గారిని గురించి ప్రచురించినప్పుడు, అందులోని వ్యాసాలు అంతకు ముందు పత్రికలలో ప్రచురించినవి అవడం మూలాన, 'పేపర్ కట్టింగులు పాత ట్రంకు పెట్టెల్లో దాచి వుంచుకోవలసిన అవసరం తీరిపోయింది' అని అనేకమంది పెద్దలు (మిత్రులు, **జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత కీ.శే.శ్రీ రావూరి భరద్వాజ**తో సహా), చిన్నలు, నాతో అన్నారు.

అందువల్లనే రాసే రాతలకు ఏదో శాశ్వతమైన విలువ వుండి వుంటుందని నా అనుమానం నిజమయిందనుకున్నాను. ఇది కేవలం నా రాతవల్ల కాదు; ఎవరిని గురించైతే రాశానో వారి పుణ్యబలం వల్ల, అని గ్రహించాను.

కానీ ఈ వ్యాసాలు విలువైనవని **ఇంద్రకంటి వేంకటేశ్వర్లు** గారు వీటిని ఒక పద్ధతిగా, ఏకరీతిగా సంవత్సరాల తరబడి నిలువ వేసారంటే అవన్నీ ఏదో ఒక నాడు పుస్తక రూపంలో వెలుగుచూడడం, నిర్దేశింపబడే వుండాలి. ఈ వ్యాసాలు పేర్చడం, సవరించడం అనే ఘనకార్యం ఒంటి చేత్తో చేసి, అటు తర్వాత వాటన్నిటినీ ప్రింటింగ్ కు సిద్ధం చేయడం చిన్న విషయం కాదు.

ఈ పుస్తకంలోని పుణ్యపురుషుల ఆశీస్సులు నిస్సందేహంగా వేంకటేశ్వర్లు గారికి వుంటై అని చెప్పగలను. వేంకటేశ్వర్లు గారి పర్యవేక్షణ క్రింద **ఆలోకన –1, ఆలోకన –2, దివ్యానుభవమూర్తులు, యూరోపియన్ హిందువులు, నీయందే కలదోయి, ఇక్కడ జ్ఞానం విక్రయించబడును** అనే పుస్తకాలు వెలువడినై.

ఇంతగా శ్రమించి ఈ బృహత్కార్యాన్ని నిర్వహించినందుకు ఇంద్రకంటి వేంకటేశ్వర్లు గారికి కృతజ్ఞతలు.

**– నీలంరాజు లక్ష్మీప్రసాద్**

## ప్రచురణ కర్తల నివేదన

ఈ మూడు గ్రంథాలను – "**యూరోపియన్ హిందువులు' 'ఇక్కడ జ్ఞానం విక్రయించబడును', 'నీయందే కలదోయి**"– ఒకే మారు ప్రచురించి, విడుదల చేస్తున్నాము. వీటితో కలిపి మా ప్రచురణల సంఖ్య పన్నెండుకు చేరింది. ఇది కేవలం పదునెనిమిది నెలల కాలంలో, సముద్రశాస్త్రంతో మా విద్యార్థి మిత్ర ప్రచురణలను ప్రారంభించినపుడు, ఇంత తక్కువ వ్యవధిలో ఇంతగా దూసుకెళ్తామని ఊహించలేదు. ఇందుకు ప్రధాన కారణము మేము ఎంపిక చేసుకున్న గ్రంథాలయందలి విషయ వైశిష్ట్యము. మేము నిర్ణయించిన మూల్యము పాఠకులకు మరీ అందుబాటులో ఉండడం కూడ కొంత దోహదం చేసిందనేది ఒక కారణము.

ఈ ప్రచురణలకు పాఠకులనుంచి వచ్చిన, వస్తూన్న స్పందన కూడా మాకు ఎంతో ప్రోత్సాహకరంగా ఉంది. ఈ మూడు ప్రచురణలను కూడ అదేవిధంగా ఆదరిస్తారని ఆశిస్తూ.

**– విద్యార్థి మిత్ర ప్రచురణలు, కర్నూలు**


## కృతజ్ఞతలు

గత నలభై సంవత్సరాలుగా వివిధ పత్రికలలో నేను ప్రచురించిన వ్యాసాలను, నా రేడియో ప్రసంగాలను ఆలోకన –1, ఆలోకన –2, దివ్యానుభవమూర్తులు అనే సంపుటాలుగా "విద్యార్థిమిత్ర ప్రచురణలు (కర్నూలు)" సంస్థ ప్రచురించింది. అదే సంస్థ ఇపుడు మరో మూడు సంపుటాలను – యూరోపియన్ హిందువులు, ఇక్కడ జ్ఞానం విక్రయించబడును, నీయందే కలదోయి – ప్రచురించింది. ఆయా వ్యాసాలను గ్రంథరూపంలో తేవడానికి అనుమతించిన ఆంధ్రపత్రిక, ఆంధ్రప్రభ, ఆంధ్రజ్యోతి, ఆంధ్రభూమి పత్రికల యాజమాన్యాలకు కృతజ్ఞతలు. సరసమైన ధరలకు వీటిని పాఠకులకు చేరువ చేస్తున్న విద్యార్థిమిత్ర ప్రచురణల అధినేత గుమ్మళ్ళ పుల్లారెడ్డి గారికి కృతజ్ఞతలు. ఈ సంపుటాలను శ్రద్ధగా చదువుతూ డి.టి.పి. చేసిన చిరంజీవి డి.దస్తగిరికి, ఆకర్షణీయంగా ముద్రించిన చిరంజీవి జి.సుదర్శన్ రెడ్డికి కృతజ్ఞతాపూర్వకంగా అభినందనలు.

**–నీలంరాజు లక్ష్మీప్రసాద్**

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | ఇక్కడ జ్ఞానము విక్రయింపబడును ... ... | 1 |
| 2. | రాతిలో నాతి ... ... ... | 3 |
| 3. | ఏది పెద్ద శిక్ష ... ... ... | 5 |
| 4. | నీతి దర్శనం ... ... ... | 7 |
| 5. | పెంచేవారు, తుంచేవారు ... ... ... | 9 |
| 6. | సలహాలిచ్చేవారు! ... ... ... | 11 |
| 7. | సాటిమనిషియెడల సానుభూతి ... ... | 13 |
| 8. | ఫలాపేక్షలేని మేలు ... ... ... | 15 |
| 9. | పాత్రత ఎరగని దానం ... ... ... | 17 |
| 10. | అనుకూలమైన ముహూర్తాలు ... ... ... | 19 |
| 11. | డబ్బు మనిషి! ... ... ... | 21 |
| 12. | పరామర్శ ... ... ... | 23 |
| 13. | రాజీవం : దేవరాజీవం ... ... ... | 25 |
| 14. | పొగడ నేర్చినవారు ... ... ... | 28 |
| 15. | దేవుడితో ముఖాముఖి ... ... ... | 30 |
| 16. | ఊహించినంత ఉన్నతులు కారు ... ... | 33 |
| 17. | పూలవాన ... ... ... | 35 |
| 18. | 'సెకండ్‌హేండ్ మనుష్యులు' ... ... ... | 37 |
| 19. | ధైర్యం సడలని వీరులు ... ... ... | 39 |
| 20. | కిటికీ నుండి కనుపించిన దృశ్యం ... ... | 41 |
| 21. | ఇద్దరూ 'రైటే' ... ... ... | 44 |
| 22. | ఈర్ష్యాసూయలు ... ... ... | 46 |
| 23. | జ్ఞాపకాల బరువు ... ... ... | 48 |
| 24. | రచయితల రీతులు ... ... ... | 50 |
| 25. | స్నేహధర్మం ... ... ... | 52 |
| 26. | కనువిప్పు ... ... ... | 54 |
| 27. | శ్రుతిమించిన శృంగారం ... ... ... | 56 |
| 28. | కవిత్వ పరిశ్రమ ... ... ... | 58 |
| 29. | పూనికతోనే మార్పు ... ... ... | 61 |
| 30. | జ్ఞాపక చిహ్నాలు : వంశగోత్రాలు ... ... | 63 |
| 31. | నమస్కార తూణీరం ... ... ... | 65 |
| 32. | పసిహృదయాలు ... ... ... | 67 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 33. | స్వర్గనరకాలు | ... | ... | ... | 70 |
| 34. | కర్మానుభవం | ... | ... | ... | 72 |
| 35. | ఘాటైన అభిప్రాయాలు | ... | ... | ... | 74 |
| 36. | బాధలో సృష్టి | ... | ... | ... | 76 |
| 37. | రచయితల ఇక్కట్లు | ... | ... | ... | 78 |
| 38. | చిన్న చూపు | ... | ... | ... | 80 |
| 39. | దేవుడొక్కడే గురువు | ... | ... | ... | 82 |
| 40. | మరణానుభూతి | ... | ... | ... | 84 |
| 41. | ఇంట గెలిచి | ... | ... | ... | 86 |
| 42. | తలనొప్పి బదిలీ | ... | ... | ... | 88 |
| 43. | బ్రహ్మ విదులు, విప్రవినోదులు | | ... | ... | 90 |
| 44. | క్షమాగుణం | ... | ... | ... | 92 |
| 45. | సంగ్రామాభిలాష | ... | ... | ... | 94 |
| 46. | వీరిలో వారిని చూడడం | ... | ... | ... | 96 |
| 47. | సభాప్రారంభకులు | ... | ... | ... | 98 |
| 48. | సమానత్వంలో హెచ్చుతగ్గులు... | | ... | ... | 100 |
| 49. | రెండు రాళ్ల కథ | ... | ... | ... | 102 |
| 50. | దరిద్రం – అభిమానం | ... | ... | ... | 104 |
| 51. | పశ్చాత్తప్తుడు | ... | ... | ... | 106 |
| 52. | యత్నించే వానికే దైవం | ... | ... | ... | 109 |
| 53. | బ్రతికున్నప్పుడే గుర్తింపు | ... | ... | ... | 111 |
| 54. | కళాకారుడి హృదయం | ... | ... | ... | 113 |
| 55. | వినోదం:విషాదం | ... | ... | ... | 115 |
| 56. | రొటీన్ ప్రశ్నలు | ... | ... | ... | 117 |
| 57. | పరిపాలకులకు సలహాలు | ... | ... | ... | 120 |
| 58. | శాస్త్రం తక్కువ; చాదస్తం ఎక్కువ | | ... | ... | 122 |
| 59. | నిజజ్ఞానం : కుహనాజ్ఞానం | ... | ... | ... | 125 |
| 60. | రకరకాల సన్యాసం | ... | ... | ... | 127 |
| 61. | మానవధర్మం | ... | ... | ... | 130 |
| 62. | ఎందరో గురువులు | ... | ... | ... | 133 |
| 63. | ప్రతీక్ష | ... | ... | ... | 136 |
| 64. | బ్రతుకుతీరు | ... | ... | ... | 138 |
| 65. | జీవితగమ్యం | ... | ... | ... | 140 |
| 66. | మనోవికార హేతువులు | ... | ... | ... | 143 |

# 1. ఇక్కడ జ్ఞానము విక్రయింపబడును

**మా**నవులకు అసలైన అధ్యాత్మిక జ్ఞానం రుచించదు. ఉన్నదంతా ఆ "రుచి" అనే పదంలోనే వుంది. చక్కెరపాకంలో ముంచి, వినోద్మాతకంగా రూపొందించి అందిస్తే స్వీకరిస్తారు. అది మనసుకు ఊరట కలిగించేది అయివుండాలి. తాము జీవిస్తున్న తీరును సమర్థించేది అయివుండాలి. మిగతావారంతా చెడ్డ పనులు చేస్తారు గానీ తాను మాత్రం మంచి పనులే చేస్తాడని ప్రోత్సహించేదై వుండాలి. తన అస్తవ్యస్త జీవితంలో ఏ మాత్రం అలజడి కలిగించని అధ్యాత్మిక జ్ఞానమైతే తనకేమీ అభ్యంతరముండదు.

నిజం నిష్ఠూరంగా వుంటుందనీ, అది మనం ఊహించిన తీరుగా వుండదనీ, సత్యాన్వేషణకు పూనుకున్న తర్వాత మానసికంగా అది ఏ దుర్గమారణ్యాలకయినా తీసుకు పోగలదనీ చెప్తే, అలాంటి సత్యం ఎవడిక్కావాలండీ అంటాడు. " ఈ ఉన్న అవస్థలు చాలకనా, ఇదొకటి జోడించుకొని మరిన్ని కష్టాలను జత చేసుకోడానికి" అనేస్తాడు.

మనిషికి సత్యాన్వేషణపై ఆసక్తి లేదు. మనిషి కోరుకొనేది సుఖం. చేసే పాపాల్ని క్షమించే దేవుడు కావాలి. మ్రొక్కితే వరమిచ్చే వేల్పు కావాలి. తన నైతిక జీవితమెలా వున్నా తనకు సంభవించే ఆపదల నుండి కాపాడే భగవంతుడు కావాలి. ఇంతెందుకు? తన ప్రారబ్ధకర్మ నుండి సంచితకర్మ నుండి తప్పించి తన జీవితాన్ని సుఖమయం చేయకలిగిన గాడ్‌ను కానీ " గాడ్–మాన్" ని కానీ నిరభ్యంతరంగా పూజిస్తాడు. అలాంటి జ్ఞానముంటే చెప్పండి, అలవరచుకుంటాడు.

తనని తాను నిశితంగా చూచుకోమంటే మాత్రం, చేదుగా కనిపిస్తుంది. అందువల్లనే ఏ యోగి పుంగవుడు, ఏ మౌని ఎంతటి మహత్తర అధ్యాత్మిక సత్యం ప్రకటించినా, అది తనకు అర్థం కావడం లేదంటాడు. ఈ మునీశ్వరుడి మాట వింటే, ఇది ఏ గోతిలో తీసుకెళ్ళి పడేస్తుందోనని భయపడుతుంటాడు. ఈ ఇంద్రియాను భవాలమీద విరక్తి జనిస్తుందేమో? ఇంద్రియసుఖాలు మృగ్యమైన ఈ జీవితాన్ని ఏం చేసుకోవాలని? మనిషి తత్త్వం బాగా అర్థం చేసుకున్న పరమహంస యోగానంద అందుకే ఒకమారు "మనుషులు తమ అజ్ఞానాన్ని సురక్షితంగా కాపాడుకోడంలో ఎంత నైపుణ్యం ప్రదర్శిస్తారండీ" అని ఆశ్చర్యపోయాడు.

పూర్వకాలంలో మనిషి అజ్ఞానాన్ని తొలగించడానికి అనేక ప్రయత్నాలు చేసి విఫలుడైన డయోజనీస్ అనే గ్రీకు వేదాంతి ఒకసారి ఒక చమత్కారం చేశాడు. ఏథెన్స్ నగరం నడిబజారులో ఒక గుడారం వేసి, దాని వెలుపల "ఇక్కడ జ్ఞానము విక్రయింపబడును" అని బోర్డును కట్టాడు.

ఎవరో ఒకాయన ఆ బజారు వెంబడి వెళ్తూ, ఈ బోర్డు చూచి పగలబడి నవ్వాడు. తన పరిచారకుడికో మూడు చిన్న నాణాలిచ్చి, "వీటికెంతజ్ఞానం అమ్ముతాడో ఆ బడాయిగాణ్ణి కనుక్కురా" అని పంపించాడు.

డయోజనీస్ ఆ నాణాలను జేబులో వేసుకొని "మీ యజమానికి ఈ సూత్రం చెప్పు. 'నీవేపనిచేసినా నీ అంతిమలక్ష్యానికి అనుగుణంగా వుండేట్లు చెయ్'. ఇక వెళ్ళు" అన్నాడు.

పరిచారకుడు తన యజమానికీమాటలు తెలియజేయగానే, అంతకు మునుపు వేళాకోళంగా నవ్విన ఆ పెద్ద మనిషి, పసిడితునక లాంటి ఈ హితవును విని చాలా గంభీర ముద్ర వహించాడు. అతడికామాట ఎంతగా నచ్చిందంటే, దానిని తన వాకిలి తలుపుమీద సువర్ణాక్షరాలతో లిఖింప జేయించాడు.

# 2. రాతిలో నాతి

ఈ చరాచర ప్రపంచమంతా చైతన్యంతో నిండివున్నదని అన్నారు మన పూర్వీకులు. ఈనాడు శాస్త్రజ్ఞులూ అదే అంటున్నారు. స్థావరమైన రాయీ, రప్పలో కూడా ఈ చైతన్యం నిద్రాణమై వున్నదనీ, ఖనిజాల్లో, మొక్కల్లో, జంతువుల్లో కొద్ది కొద్దిగా మేల్కొంటూ మనిషిలో మరింత ప్రస్ఫుటంగా కనిపిస్తున్నదంటారు. మనిషికీ మనిషికీ మధ్యకూడా ఈ చైతన్యంలో చాలా తేడా వుంటుంది. కొందరి మనుష్యుల్లో ఈ చైతన్యం రాయీ రప్పతో సమానంగా వుంటుంది. మరికొందరు మహానుభావుల్ని చూచినపుడు విశ్వచైతన్యమే వీరిలో తొణికిసలాడుతున్నదా అనిపిస్తుంది.

చెట్లకు ప్రాణమున్నదనీ, వాటికి కూడా భయమూ, ఉద్రేకమూ, సంతోషమూ మొదలైన "ఇమోషన్స్" అన్నీ ఉన్నాయనీ పరిశోధనల ద్వారా సాక్ష్యాధారాలతో శాస్త్రజ్ఞులు రుజువు చేశారన్న సంగతి అందరికీ తెలుసు. ఖనిజాల మీద కూడా ఇలాంటి పరిశోధనలే జరిపారు. గంధక ద్రావకాన్ని ఖనిజాలపై ప్రయోగించినపుడు, సజీవ ప్రాణిలోని కండరం ఎలా స్పందిస్తుందో, అలాగే ఆ ఖనిజమూ స్పందిస్తుందని కనుగొన్నారు. ఖనిజాలకు కూడా అలసట కలుగుతుందనీ, అతిశీతల వాతావరణం, అత్యుష్ణం మొదలైన కారణాలవల్ల అవికూడా ఇతర ప్రాణకోటిలాగే బాధపడతై అని తెలుసుకున్నారు. విషం పెట్టి ఆ ఖనిజాలను చంపేయచ్చు. ఆ విషాన్ని విటిచే వీలూ వుంది.

విశ్వమంతటా ప్రాణశక్తి, విశ్వమెల్లెడలా ఈ చైతన్యం కానవస్తుంది. పురాణాల్లో మనుష్యుల్ని రాళ్ళుగా మార్చేశారు. రాళ్ళని మనుష్యులుగా మార్చారు, అహల్యను మోసగించిన ఇంద్రుణ్ణి శపించడంతో ఊరుకోక, పాషాణ హృదయుడి వలె కనిపించే గౌతమ మహర్షి నాతిని రాతిని కమ్మని శపించారు. అహల్యకు శాపవిముక్తి కలిగించి రాతిని మళ్ళీ నాతిగా చేసిన శ్రీ రామచంద్రుడు కూడా తర్వాత జీవితంలో సీత శీలవతి అని ఎందరు సాక్ష్యం పలుకుతున్నా, రాతిగుండెతో ఆవిణ్ణి "జనకసుతా, నిన్ను విడిపించాను, నీవు వెళ్ళదలుచుకున్న చోటుకు వెళ్ళచ్చు" అనేశాడు. ఏది ఏమైనా మహామునులు, అవతారపురుషులు తప్పు చేసిన మహేంద్రుడు రావణాసురుడులాంటి అపరాధులనే కాక, ఏ స్త్రీల యెడల వారీఅపరాధం చేశారో, ఆ స్త్రీమూర్తులకు కూడా కుడిఎడంగా ఏదో ఒక శిక్ష వడ్డిస్తూనే వచ్చారు. వారి

చర్యలు మన ఆలోచనకందవు.

తపస్సంపన్నులుకాని మహాశిల్పులు రాతిని ప్రాణమున్న నాతిగానైతే చేయగలిగిన సమర్థులు కాదు కానీ, ఉలితో రాతిని ప్రాణం ఉట్టిపడే దేవతామూర్తిగా మలచగలరు. ప్రపంచ విఖ్యాతిగాంచిన పదహారవ శతాబ్దపు ఇటాలియన్ చిత్రకారుడు, శిల్పి అయిన మైకేలేంజిలో, భవనాలు నిర్మించే ఒక నిర్మాతను కలిసినప్పుడు, అతడి వద్ద అస్తవ్యస్తమైన ఆకారంలోనున్న ఒక పాలరాతి ముద్దను చూచాడు. నిర్మాత ఆ రాయిని కాస్త ఎడంగా తీసిపెట్టాడు.

" అక్కడ పెట్టిన ఆ పాలరాతితో ఏమి చేయదలుకున్నావ్?" అని అడిగాడు మైకెలేంజిలో.

" ఏమీ చేయదలుచుకోలేదు. నాకది నిరుపయోగమైనది" అన్నాడు ఆ భవననిర్మాత.

" నిరుపయోగమెలా అవుతుంది? నా స్టూడియోకి పంపించు. నాకా పాలరాతి ముద్దలో నిర్బంధించబడిన ఒక దేవతాకారం కనిపిస్తున్నది. ఆ దేవతను చెఱవిడిపిస్తాను" అన్నాడు మైకెలేంజిలో.

# 3. ఏది పెద్ద శిక్ష

శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలు అనే సామెత ఎప్పుడు పుట్టిందోకానీ, ఆనాటికే ఒక వందకోట్ల దరిద్రాలను లెక్కించారనుకోవాలి. మానవతావాదం, సాంకేతిక పరిజ్ఞానం ఇంతగా అభివృద్ధి చెందిన నేటి కాలంలోనే దరిద్రమింత విస్తృతంగా అనేక ప్రాంతాల్లో, అనేక వర్గాల్లో విలయతాండవం చేస్తున్నదంటే, ఇక రాజులు, రంగప్పలు తమ ఇచ్చవచ్చినట్లు పన్నులు వసూలు చేస్తూ పరిపాలించిన రోజుల్లో అధికాధిక ప్రజానీకం ఎంతటి దుర్భర దారిద్ర్యాన్ని అనుభవించారో మనకు తెలియదు.

నిజానికి నేటి సాంకేతిక పరిజ్ఞానంతో దారిద్ర్యాన్ని చాలావరకు నిర్మూలించే వీలుంది. కాని ఈ విజ్ఞానాన్ని అందుకు వినియోగించకపోగా, కొత్త కోర్కెలను సృష్టించడానికే వినియోగిస్తున్నారు. ఈనాడు ప్రభుత్వాలూ, ప్రజలూ తలుచుకుంటే ప్రపంచవ్యాప్తంగా మానవాళికి తిండీ, బట్టా సమకూర్చడం అంత కష్టమైన విషయం కాదు. కానీ ప్రభుత్వాలకు ఆయుధాలనుత్పత్తిచేసే విషయం మీద ఉన్నంత శ్రద్ధ ప్రజలకు తిండీ, బట్టా అందించడంలో వుండటం లేదు.

నరజాతి యావత్తూ ఒకటే అయి, జాతిమతభేదాలు పాటించడం మానేస్తే ఆయుధాలపై వ్యయం అవసరం లేదు; నేడు లభ్యమయ్యే ఉత్పత్తి సాధనాలతో ప్రపంచ వ్యాప్తంగా దారిద్ర్యాన్ని ఇట్టే నిర్మూలించవచ్చు.

ఇలా జరగకపోవడానికి కారణం ప్రభుత్వాలూ, వాటిని ఎన్నుకున్న ప్రజలూ అని చెప్పాల్సి ఉంటుంది. ఇక దరిద్రం మీద ఎన్నిసార్లు యుద్ధం ప్రకటించినా, దానిని నిజంగా తొలగించగలమా అనే అనుమానం వస్తుంటుంది. బాగా అభివృద్ధి చెందిన దేశాల్లో కూడా కొన్ని కొన్ని వర్గాలు దారిద్ర్యాన్ని అనుభవిస్తూనే వున్నాయి.

ఏది ఏమైనప్పటికీ తూర్పు ఖండాల్లో కనిపించే కటిక దారిద్ర్యం పశ్చిమ దేశాల్లో కానరాదు. ఆ దేశాల్లోని జీవన ప్రమాణాలననుసరించి కొన్ని వర్గాల వారికి తగినన్ని సౌకర్యాలు ఉండకపోవచ్చు కానీ, అసలు తిండికీ, గుడ్డకీ నోచుకోని పరిస్థితి లేదు. ఆ మాటకొస్తే తిండీ, గుడ్డా, ఒకమాదిరి వసతీ లేకుండా మనిషి అక్కడ అసలు బ్రతకలేడు. దేహంలో వెచ్చదనం త్వరితంగా క్షీణించి మరణిస్తాడు.

ఇంకా అభివృద్ధి చెందని మన తూర్పుదేశాల్లో తిండీ, బట్టా, వసతీ లేక

పోయినా, వాతావరణం పొడిగా వుంటుంది కాబట్టి, నీళ్లు త్రాగి చెట్టుక్రింద పడుకొని కూడా కొన్నాళ్లు ప్రాణం నిలుపుకోగలడు. అయినప్పటికీ దారిద్ర్యదుఃఖం భరించడం ఎవరికైనా చాలా కష్టం.

పూర్వం రెండవ శతాబ్దంలో హాడ్రియన్ మహారాజు రోమ్‌ను పరిపాలిస్తున్న కాలంలో ఒక పౌరుడు తన దారిద్ర్యాన్ని తట్టుకోలేక పోయాడు. అయినప్పటికీ ఆత్మహత్య మహాపాతకమనే విశ్వాసమున్నందువల్ల హాడ్రియన్ మహారాజును అనేక విధాల తిడుతూ తన పేరుతో ఒక ఉత్తరం వ్రాసిపడేశాడు.

హాడ్రియన్ ఆ లేఖకుణ్ణి పిలిపించాడు. "నీవు మహారాజును చాలా తీవ్రంగా దూషించావు. ఇలాంటి అపరాధానికి శిక్ష మరణదండన అన్న సంగతి నీకు తెలియనిది కాదు. కానీ చేతులారా ఇలాంటి లేఖవ్రాసి నీ చావును నువ్వే ఎందుకు కొని తెచ్చుకున్నావో నాకు అర్థం కాకుండా వుంది. ఏమిటి నీ ఉద్దేశం?" అని అడిగాడు.

" మహారాజా, మీరు నాకు మరణశిక్ష విధిస్తే, ఒక్క దెబ్బతో నాకు మూడు బాధలు నివారణ అవుతాయని ఆశించాను" అన్నాడు ఆ నిర్భాగ్యుడు.

" ఏమిటా మూడు బాధలు?"

" మొదటిది నాకు తినడానికి తిండిలేదు. రెండవది కట్టుకోవడానికి బట్ట లేదు. మూడవది నాతోబాటు నా భార్యా, పిల్లవాడూ కూడా ఇదే బాధననుభవిస్తున్నారు. ఇది అసలే చూడలేకుండా వున్నాను. ఈ మూడు బాధలూ మీ మరణశిక్షతో అంతమవుతాయని ఎదురు చూస్తున్నాను" అన్నాడు.

నిర్దాక్షిణ్యానికి మారుపేరుగా చలామణి అయిన హాడ్రియన్ రాజు " వీణ్ణి వదిలేసి ఇలాగే జీవించనివ్వండి. మరణించడంకన్నా ఇతడికి జీవించడమే పెద్ద శిక్ష అని నాకు తోస్తుంది" అని తీర్పు చెప్పాడు.

# 4. నీతి దర్శనం

**మా** చిన్నతనంలో నీతిగా బతకడమంటే స్త్రీ తాను చేసుకున్న పురుషుడ్ని కాక మరెవరినీ తన సరసన చేరనివ్వక పోవడం, అలాగే పురుషుడు ఒక మారు చేపట్టిన స్త్రీనే అంటిపెట్టుకువుంటూ మరో స్త్రీ పొందుకోరకపోవడంఅనుకునే వారు. నీతి తప్పిన మనిషి అంటే ఈ ఒక్క సెక్స్ నీతే ప్రధానం అని భావించినట్లు కనిపించేది. సిద్ధాంతపరంగా ఈ నీతి స్త్రీపురుషులకు సమానంగానే వర్తించినట్లున్నప్పటికీ ఆచరణలో స్త్రీలే దీనిని ప్రధానంగా పాటించేవారు; పురుషుల్లో కూడా కొందరు పాటించేవారని అంగీకరించక తప్పదు.

పరస్త్రీ పరపురుషుని సాంగత్యం గురించి ఇలాంటి కఠినమైన కట్టుబాట్లు సిద్ధాంత పరంగానైనా సరే ఉండడం అన్యాయమనీ మనస్సెట్లా ప్రవర్తిల్లితే మనిషి అట్లా ప్రవర్తించడమే నిజమైన స్వేచ్ఛ అని, కాపట్యం లేని వారందరూ ఈ నియమ నిబంధనలను ఉల్లంఘించడం అవసరమనీ కొందరు వ్రాస్తుండేవారు. జీవితంలో మరెన్నో సమస్యలుండగా సెక్సు స్వేచ్ఛ సాధిస్తే మానవుడు విముక్తి పొందినట్లేనని వీరెలా భావించారో అర్థం కాదు.

పాశ్చాత్య దేశాల్లో "విక్టోరియన్ మొరాలిటీ" మీద బయలు దేరిన వ్యతిరేకత, మిగతా అన్నిటిలాగానే మనదేశం రావడానికి నాలుగైదు దశాబ్దాలు పట్టినట్లుంది. గైడీ మొపాసాలు, గుస్తేవ్ ఫ్లబేర్‌లూ, డి. హెచ్.లారెన్సులూ, ఇక్కడి మన రచయితలకు మార్గదర్శకులయ్యారు. వారి రచనలనుండి ప్రేరణ మాత్రమే పొందామన్నారు కొందరు; మరికొందరు ఆ పాశ్చాత్య పుస్తకాలలోనిది అమాంతంగా ఎత్తి తెనుగులో తమ సొంతం చేసేసుకున్నారు. మునుపటి తరాలవారెవరూ ఈ సెక్సు ప్రక్రియ నెరగరేమోనన్నట్లు, తామే దీనిని నూతనంగా కనుగొన్నట్లు తమ రచనల్లో దీనినే ఆరాధించారు, ఆదరించారు, ఆచరించారు. కొడవటిగంటి కుటుంబరావు, జి.వి.కృష్ణారావు వంటి ప్రముఖులు, మరికొందరు మాత్రమే ఈ భ్రమ, ఈ ప్రవాహంలో పడి కొట్టుకుపోకుండా వాస్తవ ప్రపంచంలో నిలిచారు.

సెక్సును ఆరాధ్యదైవంగా చేసుకున్న రచయితలు పాతివ్రత్యం, ఏకపత్నీవ్రతం మొదలైనవన్నీ పాతచింతకాయ పచ్చడనీ, వాటిని "మురికి పదాలుగా"

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Ikkada+Gnanam+Vikrayimpabadunu**

* * *